# Quad Senior Officials Meeting

August 12, 2021

# ‘క్వాడ్’ సీనియర్ అధికారుల సమావేశం

ఆగస్ట్ 12, 2021

భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆస్ట్రేలియా వాణిజ్య మరియు విదేశీ వ్యవహారాల శాఖ, జపాన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అలాగే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా విదేశాంగ శాఖకు చెందిన సీనియర్ అధికారులు తమ సంప్రదింపులను కొనసాగించేందుకు ఆగస్ట్ 12న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. ఫిబ్రవరిలో జరిగిన ‘క్వాడ్’ కూటమి దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి కొనసాగింపుగా, 2021 మార్చిలో చరిత్రాత్మకమైన మొట్టమొదటి దేశాధినేతల సదస్సు జరిగింది. ఇందులో సానుకూల విజన్‌ను ఆమోదించడంతో పాటు సమకాలీన సవాళ్లపై సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి నాయకులు ప్రతిజ్ఞ చేసారు.

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో కోవిడ్-19కు సంబంధించి విస్తృత స్థాయి ప్రభావం, అలాగే ఈ మహమ్మారికి అడ్డుకట్ట వేయడానికి మూకుమ్మడి ప్రయత్నాల ప్రాధాన్యత, ఆరోగ్య భద్రత మరియు త్వరితగతిన ఆర్థిక రికవరీకి భరోసా కల్పించడంపై అభిప్రాయాలను పంచుకోవడానికి ఈ సంప్రదింపులు ఒక అవకాశాన్ని అందించాయి. ఈ నేపథ్యంలో వ్యాక్సిన్ ఉత్పత్తిని పెంచడం అలాగే అందరికీ అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా నేతలు ప్రకటించిన క్వాడ్ వ్యాక్సిన్ చర్యలకు సంబంధించిన పురోగతిని వారు సమీక్షించారు.

ఉమ్మడి ప్రయోజనాలు కలిగిన అంశాలను అధికారులు చర్చించారు. సరఫరా వ్యవస్థలను తిరిగి పునరుద్ధరించడం, వర్ధమాన మరియు కీలక సాంకేతికతలు, సముద్ర భద్రత, సైబర్ భద్రత, ఉగ్రవాద నిరోధం, మౌలిక సదుపాయాలు మరియు అనుసంధానత, ఉన్నత విద్య, వాతావరణ మార్పులు మరియు మానవతా సాయం అలాగే విపత్తు ఉపశమన చర్యల్లో సహకారానికి గల అవకాశాలను కూడా వారు అన్వేషించారు.

తమ సహకారాత్మక విలువలు మరియు సూత్రాలను గుర్తుచేసుకుంటూ, అంతర్జాతీయ చట్టాలను గౌరవించే విధానం ఆధారంగా స్వేచ్ఛాయుత, బహిరంగ, సుసంపన్నమైన మరియు సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంతం దిశగా కట్టుబడి ఉండాలని అధికారులు పునరుద్ఘాటించారు. ఆసియాన్ కేంద్రీకరణ కోసం, ఇండో-పసిఫిక్‌పై ఆసియాన్ అంచనాలు అలాగే ప్రాంతీయ నిర్మాణంలో ఆసియాన్ నేతృత్వంలోని యంత్రాంగాలకు తమ పూర్తి మద్దతును వారు పునరుద్ఘాటించారు.

క్రమంతప్పకుండా సంప్రదింపులను కొనసాగించడానికి అలాగే ఈ ఏడాదిలో తదుపరి విదేశాంగ మంత్రుల సమావేశం కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.

**న్యూఢిల్లీ**

**ఆగస్ట్ 12, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.